Crime Mirror
QR Code
https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
12-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 340

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్

## లక్షల కోట్లు అప్పులు చేసినా..టీచర్ల నియామకం చేపట్టలే

## పాఠశాలల్లో కనీస మౌళిక వసతులు విస్మరించారు

## అందరికీ సమాన విద్యా అందించాలన్నదే సర్కార్ లక్ష్యం

## కొందుర్గు గురుకుల స్కూల్ శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేంవత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

# మూసీ మురికిని ఏం చేస్తారు

మూసీలో ఉన్నవారంతా పేదలే

వారికి అండగా బిజెపి ఉంటుంది

370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర

మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# కులమతాలకు అతీతంగా అందరికీ విద్య



విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు

ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దే లక్ష్యం

లక్ష్మీపురంలో గురుకులానికి శంకుస్థాపనలో భట్టి

**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని




# రెడ్‌బుక్‌కు జగన్ ఇన్‌స్పైర్ అయ్యారు

వారు ఏ బుక్ పెట్టుకున్నా అభ్యంతరం లేదు

చట్టాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు

కియాతో అనంతలో నిరుద్యోగ సమస్య తీర్చగలిగాం

మీడియాతో మంత్రి నారా లోకేశ్



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో రెడ్ బుక్ యాక్షన్ మొదలైందని, చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు

# సొంతూళ్లకు నగర ప్రజల ప్రయాణం

రద్దీగా మారిన రహదారులు

ఖాళీ అవుతున్న రాజధాని నగరం

దొంగల కదలికలపై పోలీసుల దృష్టి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో అతిపెద్ద పండుగ అయిన దసరాకు ప్రజలు సొంతూళ్లకు వెళ్తున్నారు. పండుగకు బంధువులు, స్నేహితులను



## కులమతాలకు అతీతంగా అందరికీ విద్య

లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ఒక్కటి చేయటమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో మత సామరస్యం పెరుగుతుందని అన్నారు. కొందరు ప్రభుత్వాన్ని అవమానించటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో విద్యార్థులకు భోదన అందిస్తామని.. సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం కోసం ఈ ఏడాదికి రూ.5వేల కోట్లు కేటాయించామని అన్నారు భట్టి విక్రమార్క. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకి శంఖుస్థాపన చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కులం ,మతం పేరు మీద గురుకులాలు ఏర్పాటు చేశారని.. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందరూ కలిసి ఒక్క దగ్గర చదువుకుంటారని అన్నారు. రాష్ట్ర ,దేశ నిర్మాణానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 25 వేల పాఠశాలలో రూ. 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు.



## సొంతూళ్లకు నగర ప్రజల ప్రయాణం

కలుసుకోవడానికి అవకాశం ఉండటంతో కుటుంబంతో కలిసి ఇంటిబాట పట్టారు. ఆర్టీసీ బస్సులు, సొంత, ప్రైవేటు వాహనాల్లో పట్నం వాసులు పల్లెబాట పట్టడంతో హైదరాబాద్ ఖాళీ అవుతున్నది. దసరా పండగ వేళ.. భాగ్యనగరం నిర్మానుష్యంగా మారింది. పండగ కోసం నగర ప్రజలు స్వస్థలాలకు వెళ్లారు. దీంతో నగరంలోని రహదారులన్నీ బోసిపోయాయి. అలాగే నగరంలోని ఆర్టీసీ బస్సులు సైతం ప్రయాణికులు లేకుండా ఖాళీగా తిరుగుతున్నాయి. దసరా పండగ నేపథ్యంలో వరుసగా సెలవులు రావడంతోపాటు నగర జీవులు.. వారి వారి స్వస్థలాలకు పయనమయ్యారు. మరోవైపు నవరాత్రుల్లో ప్రధాన పండగలు దుర్గాష్టమి, నవమి, దశమిలు గురువారం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో బుధవారమే హైదారబాద్ నుంచి తెలుగు రాష్టాల్లో్ని వివిధ ప్రాంతాలకు ప్రజలు పయనమయ్యారు. దాంతో రైళ్లు, బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఇక హైదరాబాద్ నగరం నుంచి వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుంది. అలాగే దక్షిణ మధ్య రైల్వే సైతం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. దీంతో రాజధాని నుంచి జిల్లాలకు వెళ్లే రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఈ క్రమంలో యాదాద్రి జిల్లా చౌటుప్పల్ సమీపంలో ఉన్న పంతంగి టోల్ ప్లాజావద్ద వాహనాలు క్యూకట్టాయి. పండుగ వాహనాలతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి కిక్కిరిసి పోయింది. అదేవిధంగా హైదరాబాద్-వరంగల్ రహదారిపై ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక సర్వీసులను నడిపిస్తున్నాయి. రద్దీకి అనుగుణంగా సర్వీసులను పెంచేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. త్యేక బస్సుల్లో సుమారు మూడు లక్షలకు పైగా ప్రయాణికులు తమ స్వస్థలాలకు క్షేమంగా చేరుకున్నట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా సర్వీసులు నడిపిస్తున్నామంటున్న యంత్రాంగం, 13, 14 తేదీల్లో తిరుగు ప్రయాణానికి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడిపించనున్నారు. అయితే మరిన్ని అదనపు సర్వీసులు నడపాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు. పిల్లాపాపలతో ఊరెళ్లాలంటే గంటల కొద్దీ రోడ్లపై నిరీక్షించాల్సి వస్తున్నదని వాపోతున్నారు. ఇంకోవైపు విజయవాడ, బెంగళూరు, వరంగల్ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు భారీగా బారులు తీరాయి. మరోవైపు రైళ్లలో, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్ సర్వీసులను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ బస్ సర్వీస్ ఆపరేటర్లు టికెట్ రేట్లను భారీగా పెంచేశారు. దీంతో తప్పని సరి పరిస్థితుల్లో ప్రయాణికులు.. ప్రైవేట్ బస్సును ఆశ్రయిస్తున్నారు. మరోపైపు దసరా నేపథ్యంలో అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ఇవి ఈ నెల 14వ తేదీతో ముగియ నున్నాయి. దాంతో నగరాన్ని విడిచి వెళ్లిన వారంతా మంగళ, బుధవారాల్లో మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణం కానున్నారు. దీంతో హైదరాబాద్ నగరంలోని రహదారులు మళ్లీ ప్రయాణికులతో కిక్కిరిసి పోనుంది. మరోవైపు పండగ వేళ.. ఇళ్లకు తాళాలు వేసి అంతా ఊర్లకు వెళ్లపోతున్నారు. ఈ నేపథ్యంలో దొంగలు హల్‌చల్ చేసే అవకాశముంది. ఎందుకంటే.. గతేడాది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీగా చోరీ

కేసులు ఈ సమయంలోనే నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో నగరంలోని మూడు కమిషనరేట్ పరిధిలో పోలీసులు ప్రణాళికలు సిద్దం చేశారు. అందులోభాగంగా నైట్ పెట్రోలింగ్ పెంచారు. గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, వ్యక్తిగత గృహాలపై నిరంతరం నిఘా పెట్టారు. అలాగే గతంలో చోరీల కేసులో అరెస్టయి.. జైలు నుంచి విడుదలైన పాత నేరస్తుల కదలికలపై సైతం పోలీసులు గమనిస్తున్నారు. ఇక గతేడాది ఏ ప్రాంతాల్లో చోరీలు అధికంగా జరిగాయో గమనించిన పోలీసులు.. ఆయా ప్రదేశాల్లోని ప్రజలు అప్రమత్తం చేశారు. ఆ పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే.. వెంటనే పోలీసులకు సమాచారం అందివ్వాలని సూచించారు. అదే విధంగా ఆ ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను సైతం నిరంతరం పర్యవేక్షించేలా పోలీసులు చర్యలు చేపట్టారు.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

- కవితకు బెయిల్ రావడమే నిదర్శనం
- పేదల పొట్టగొడుతున్న బిజెపి ప్రబుత్వం
- కొండా సురేఖ, సీతక్కలపై కావాలనే దుష్ప్రచారం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమే నిదర్శనమని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఆరోపించారు. అదే కేసులో అరెస్ట్ అయిన మనీష్ సిసోడియా కు బెయిల్ రావడానికి ఎందుకు అన్ని నెలలు పట్టిందని ఆయన ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల కాలంలో బీద ప్రజల పొట్ట కొట్టిందని, దేశంలో అధిక రేట్లు పెంచుతూ ప్రజలను ఇబ్బంది పెట్టిన బీజేపీకి బీద ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. బీద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మూసీ ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీకి లోపాయికారి ఒప్పందం ఉందని, ఇరువురు కలిసి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడమే టార్గెట్‌గా పెట్టుకున్నారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఇష్యూ ఆ రోజే క్లోజ్ అయిందన్నారు. రేవంత్ కేబినెట్ నుంచి కొండా సురేఖను తప్పిస్తాంటూ జరుగుతున్న ప్రచారం లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై పార్టీ అధిష్టానం సైతం ఎటువంటి వివరణ తమను కోరలేదని చెప్పారు.

# 5వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చదువుకున్న విద్యార్థుల కొలువుల గురిచి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చాడే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై



ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెడ్‌బుక్‌కు జగన్ ఇన్‌స్పైర్ అయ్యారు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సాగు సాధ్యం కాని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని.. కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఇప్పుడిప్పుడే పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, బ్లూ బ్యాచ్ ఆగడాల వల్ల పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అనిపిస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వరదలొస్తే జగన్‌లా పరదాలు కట్టుకునట్లు.. సీఎం చంద్రబాబు అండ్ టీమ్ ఇంట్లో కూర్చోలేదన్నారు. మాజీ సీఎం జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలానే ఆత్మలతో మాట్లాడి కియా తమ ఘనతే అన్నారని, ఇప్పుడు టీసీఎస్ గురించి ఏ ఆత్మతో మాట్లాడారని ప్రశ్నించారు. జగన్ హయాంలో తరిమేసిన పరిశ్రమలన్నీ మళ్లీ తెస్తున్నామని.. ఇందుకు లూలూ, అశోక్ లైల్యాండ్ లే ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ఇటీవల ముంబైలో టాటా సన్స్ బోర్డు చైర్మన్ నటరాజన్



చంద్రశేఖరన్ తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ రంగాల్లో

పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇంకోవైపు.. హీరానందానీ సంస్థల డైరెక్టర్ హర్ష్ హీరానందానీతో సమావేశం అయినట్లు నారా లోకేశ్ ప్రకటించారు. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు, విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌లకు ఉన్న అవకాశాలపై చర్చించానని లోకేశ్ పేర్కొన్నారు.

టీసీఎస్‌ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి.. విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం.

# మూసీ మురికిని ఏం చేస్తారు

### మూసీలో ఉన్నవారంతా పేదలే
### వారికి అండగా బిజెపి ఉంటుంది
### 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర
### మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే ముగురునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎ÷-లాన్ లేకుండా ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ పక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

### వేడుకగా అక్షరాభ్యాసాలు

**నిర్మల్,(క్రైమ్ మిర్రర్):** ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవ రాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించుకున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

## 13నఅలయ్ బలయ్ కార్యక్రమం

### ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా కార్యక్రమం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 11న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంతకాలం నిర్వహిస్తూవచ్చారు. ఇప్పుడు ఆయన కూతురు విజయలక్ష్మి ఆ బాధ్యతలు తీసుకున్నారు.

## హైదరాబాద్ నగరంలో దారుణం

### ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అమ్మవారి విగ్రహం ధ్వంసం

### దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దారుణం చోటు చేసుకుంది. దేవి నవరాత్రుల సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గత అర్థరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి.. నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో అమ్మవారి భక్తులతోపాటు పలు హిందు సంఘాల నేతలు.. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బేగంబజార్ పోలీసులు నాంపల్లి గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్‌తోపాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోకి ప్రవేశించిన దుండగులు తొలుత విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆ తర్వాత ఆ ప్రదేశంలోని సీసీ కెమెరాలను పగలకొట్టారు. అనంతరం అమ్మవారి విగ్రహం చేతిని విరగొట్టారు. అంతేకాకుండా అమ్మవారి విగ్రహం వద్దనున్న పూజా సామాగ్రిని సైతం చెల్లాచెదురుగా పడేశారు. అమ్మవారి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం దుండగులు తొలగించారు. ప్రతి ఏడాది ఎక్కడో అక్కడ హిందు దేవతల విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని ఈ సందర్భంగా భక్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనం హిందూదేశంలో ఉన్నామా? లేకుంటే ఇస్లామిక్ దేశంలో ఉన్నామా? అని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని పలు హిందు సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇంకోవైపు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఏడాది ఎగ్జిబిషన్ సొసైటీ, సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తారు. అందులోభాగంగా ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే గురువారం రాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో దాండియా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అయ్యే వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారని ఉన్నతాధికారులు తెలిపారు. అమ్మవారి విగ్రహం ధ్వంసం ఘటన అర్థరాత్రి లేకుంటే... శుక్రవారం తెల్లవారుజామున జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఉమ్మడి జిల్లాలో సన్నాల సాగు

### ధాన్యం సేకరణపై అధికారుల కసరత్తు

**నిజామాబాద్,,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి జిల్లాలో ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. సన్న రకాలు సాగు చేసిన రైతులకు మద్దతు ధరపై క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో సన్నరకాలు, దొడ్డు ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సన్న రకాలను గుర్తించేందుకు ఈ సీజన్‌లో సాంకేతికతను వినియోగించుకోనున్నారు. అయితే వరి ధాన్యం సేకరణలో సన్నధాన్యం నిర్ధారణెలి సమస్యగా ఉంది. నిబంధనల మేరకు బియ్యం గింజ పొడవు 6 మిల్లిమీటర్ల కన్నా తక్కువగా ఉండాలి. వెడల్పు 2 మి.మీలకు మించకుండా, పొడవు, వెడల్పు నిష్పత్తి, 2.5 కన్నా ఎక్కువ ఉండే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. నాణ్యత పరీక్ష కోసం పొట్టు తీసిన గింజలను తేమ శాతం 17 శాతం కన్నా తక్కువ ఉన్న పరిస్థితుల్లోనే నిర్ధారించాలి. ఇప్పటి వరకు కేంద్రం ఏ, బీ రకాలంటూ మద్దతు ధరలను ప్రకటించింది. సన్న రకాలను ప్రభుత్వం సేకరించేది కాదు. మార్కెట్లో ధర తక్కువగా ఉంటే దొడ్డు రకాల మాదిరిగానే సన్న రకాలను రైతులు విక్రయించుకునే పరిస్థితి ఉండేది. ఈ సీజన్‌లో తొలిసారి సన్నరకాలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుండటంతో ఏర్పాట్లపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో సన్న రకాల సాగు ఎక్కువగా ఉండటంతో ధాన్యం సేకరణకు అవసరమయ్యే కేంద్రాల ఏర్పాటులో అధికారులు నిమగ్నమయ్యారు. సన్న రకాలకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించడంతో వాటి సేకరణలో అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. నాణ్యతతో పాటు సన్నరకాలను సాగు చేసే రైతుల నుంచి ధాన్యం గుర్తించేందుకు సాంకేతికతను పాటించనున్నారు. ప్రభుత్వం 33 రకాల వరి ధాన్యాలను సన్నాలుగా గుర్తించింది. జిల్లాల వారీగా అక్కడి నేల, వాతావరణం, సాగు నీటి సౌకర్యం తదితర కారణాల ఆర్ఎన్ఆర్ రకాలు సాగు చేస్తున్నారు. వీటిని గుర్తించేందుకు ఈ సీజన్‌లో గ్రెయిన్‌కాలిపర్ (డయల్ మైక్రోమీటర్)ను ఉపయోగించనున్నారు. కేంద్రానికి రెండు పరికరాల చొప్పున ఇవ్వనున్నారు. ఈ యంత్రంతో గింజ పొడవు, వెడల్పు కొలుస్తారు. నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉంటేనే కొనుగోలు చేస్తారు. ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నా.. కొనుగోలు చేసిన తర్వాత సంచులను సులువుగా గుర్తించేందుకు సన్నాల సంచులను ఎరుపు, దొడ్డురకాలను ఆకుపచ్చ దారంతో కుట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

# పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### ప్రతి ఒక్కరికీ నాణ్యామైన విద్య అందించే లక్ష్యం

### పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

### శంకుస్థాపనంలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం,,(క్రైమ్ మిర్రర్):** పేద ప్రజల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమిలేదని మంత్రి పొంగులేటి విమర్శించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 10 వేల 6 పోస్టులు డీఎస్సీ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయుల బదిలీలతో పాటు ఉద్యోగ ఉన్నతి ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, గత ప్రభుత్వం అనేక స్కూల్స్ పెట్టిందే తప్ప పక్కా వసతి కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసుకుంటున్నామని, పేదల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తోందని, విద్య వైద్యానికి ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పథకంతో రూ. 657 కోట్లతో ప్రభుత్వం వచ్చిన మూడునెల్లోనే చేపట్టి సౌకర్యాలు కల్పించిందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇందిరమ్మ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా ఇంటిగ్రేటెడ్ స్కూలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో 125 నుంచి 150 కోట్లతో అద్భుతమైన స్కూల్ ఈ ప్రభుత్వం నిర్మాణం చేయబోతోందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ. 300 కోట్లతో అనేక కంపెనీలతో స్కిల్ డవలప్ మెంట్ నైపుణ్యం పెంపొందించే అవకాశం కలిపించిందన్నారు. మాటలతో కాదు ఇందిరమ్మ ప్రభుత్వం చేతలతో చేసి చూపిస్తుందని.. ప్రవేటుకు దీటుగా పేద విద్యలకు కార్పొరేట్ విద్యానందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతో సమీకృత గురుకులాల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలిదశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు గురువారం ఆయా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆంధోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, జడ్చర్ల, పరకాల, నారాయణఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూలు, మానకొండూరు, నర్సంపేటలో సమీకృత భవనాలను నిర్మించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్

### విద్యారంగంలో హుస్నాబాద్ అభివృద్ధికి పెద్దపీట

### శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,,(క్రైమ్ మిర్రర్):** విద్యారంగంలో హుస్నాబాద్ మరింత ముందుకు తీసుకువెళతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ రావడంతో దీనిని సాకారం చేయబోతున్నామని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం, తంగలపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. రూ. 5 వేల కోట్లతో ఈ పాఠశాలల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.180 కోట్లతో ఒక్కో పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు.విద్యార్థి నాయకుడిగా మీ అందరి ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానని, విద్యా , వైద్యం , టూరిజం, పరిశ్రమలు, వ్యవసాయం, ఉపాధి కల్పన అన్నింటిపై దృష్టి సరించామని చెప్పారు. జీవో 190 ద్వారా నాలుగు గురుకులాలు ఒకే కాంప్లెక్స్‌గా విద్యను అంతర్జాతీయ స్థాయిలో తీసుకుపోవడానికి ఏర్పాటు చేశామన్నారు. నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే చదువుకునేల భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ వివిధ విద్యా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని అయ్యానని మంత్రి పొన్నం తెలిపారు. రాష్ట్రంలో 25 వేల పాఠశాలలకు రూ.1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, స్కూల్స్‌కు ఉచిత విద్యుత్, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ సిబ్బందికి జీతాలపై ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు19 వేల ప్రమోషన్‌లు, 35 వేల బదిలీలు చేశామని, డీఎస్సీ ద్వారా 10 వేల మందికి నియామక పత్రాలు అందించామని చెప్పారు. గురుకులలో మెస్ బకాయిలు చెల్లించడంతో పాటు, అద్దె బకాయిలు కూడా చెల్లిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు ఈ పాఠశాల భవనం నిర్మాణం పూర్తి చేస్తామని, అన్ని రకాల వాతావరణానికి తగిన విధంగా ఈ భవన నిర్మాణం జరుగుతుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. అన్ని రకాల వసతులు అంతర్జాతీయ స్థాయిలో కల్పించి తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రాంతం అంతా ఎడ్యుకేషన్ హబ్‌గా మారాలని.. కస్తూర్బా పాఠశాల, మోడల్ స్కూల్ ఆ రోజులోనే తెచ్చామని చెప్పారు.



## ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా విద్య

### ఎంత ఖర్చయినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు

### రఘునాథపాలెంలో స్కూల్ శంకుస్థాపనలో మంత్రి తుమ్మల

**ఖమ్మం,,(క్రైమ్ మిర్రర్):** ప్రపంచంతో తెలంగాణ బిడ్డలు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్'కు శ్రీకారం చుట్టారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత ఖర్చయినా సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో నాణ్యమైన విద్య అందించేందుకు ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు మంత్రి తుమ్మల శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'ఒక్కో పాఠశాలకు రూ.350కోట్ల వరకూ ఖర్చు చేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నాం. మె?దటి విడత కింద నేడు 28 నియోజకవర్గాల్లో రూ.5వేల కోట్లతో పాఠశాలలకు శంకుస్థాపన చేశాం. రఘునాథపాలెం వద్ద అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన స్వామినారాయణ ట్రష్టు స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తోపాటు స్వామి నారాయణ ట్రస్ట్ స్కూల్ వల్ల మండల ఖ్యాతి పెరుగుతుంది. ఖమ్మం నగరంలో రానున్న రోజుల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేస్తాం అన్నారు. పేదరికం నుంచి ప్రజలు శాశ్వతంగా బయటపడాలంటే మణులు, మాణిక్యాలు అవసరం లేదు.

## డిఎస్పీగా క్రికెట్ సిరాజ్

### నియామక పత్రం అందచేసిన డిజిపి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్ సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ భారత దేశానికి, మన తెలంగాణకు గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ మంగళవారం ఉదయం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎడిటోరియల్



# వైభవంగా ముగిసిన బతుకమ్మ వేడుకలు

### జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ

### ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు

### వచ్చే యేడాది రావాలంటూ వేడుకోలు

తొమ్మిది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు వీడ్కోలు పలికారు. గురువారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. ముప్పై మూడు జిల్లాల తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురం లో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో

ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో,

పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు.



# పండగల్లో దసరాకు విశిష్ట స్థానం !

**దసరా హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.**

కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణ వధ, జమ్మి ఆకుల పూజా చేయటం రివాజు. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి.హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపుకుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగానే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశంలో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా..పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు.

దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్థనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తరభారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది.

(ఆధ్యాత్మిక చింతన)

## ఆయుధ పూజకు ప్రాధాన్యం

### వాహన పూజలకూ ప్రత్యేకత

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్స్‌లలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్థం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్థం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్ర్యం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. విజయదశమి: దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్థం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు.

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాల న్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ



అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.



# మార్కండేయనగర్లో నవరాత్రి ఉత్సవాలు సంతోషకరం

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నవరాత్రి పూజలు అందుకుంటున్న అమ్మవారి కృప రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల పై ఎల్లవెళ్లాల ఉండాలని ఆ దుర్గామాతను కోరుకున్నట్లు స్థానిక శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ తెలిపారు. తన నియోజకవర్గం ప్రజల్లో భక్తిభావాలు అధికమని, ఉత్సవాలు, పర్వదిన వేడుకలు శాస్త్రోక్తంగా జరుపుకోవడం చాలా ఆనందం కలిగిస్తుదన్నారు. శుక్రవారం మార్కడేయనగర్, లక్ష్మీ గూడ, కాటేదాన్, మైలార్దోవ్పల్లి, దుర్గానగర్, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాల్లో పూజలందుకుంటున్న అమ్మవారిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మార్కండేయనగర్ బస్తీ వాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తి, శ్రద్ధలతో యువత దీక్ష బూని నిర్వహిస్తుండడం ఆ తల్లి కృపకుపాత్రులను తప్పక చేస్తుందన్నారు. అందరు కలసి మెలసి పూజా కార్యక్రమాలు చేప్పడం వల్ల ఇక్కడి వస్తే భక్తి తో కూడిన వాతావరణం ఎప్పుడూ సంతోషాలను పంచుతుందని గుర్తు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ, బస్తీ పెద్దలతో కలసి కొద్ది సేపు కూర్చొని ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె కృష్ణ , కమిటీ మాజీ అధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్య నారాయణ. ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షుడు తిరుగరి గోపాల్, ప్రతినిధులు శిరందాసు నరేందర్, తిరుగరి లక్ష్మణ్, నవోదయ యూత్ అధ్యక్షుడు కోట పవన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నవీన్, ప్రతినిధులు మల్లేష్, శివ, సాయి, కాంగ్రెస్ నాయకులు టి. ప్రేమ్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, బోనకుర్తి రాము, శ్రీనివాస్రెడ్డి, గట్టయ్య తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలు

## 400 మంది మహిళలకు చీరలు పంపిణీ



**మంచిర్యాల,ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** భీమారం మండలం కాజిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెండు సార్లు గౌరవ డాక్టరేట్ పొంది, భారత సేవా రత్న అవార్డు అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమారం మండల తాసిల్దార్ సదానందం, ఆర్ ఐ స్రవంతి, ఎస్సై భూమన్న, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత చుంచు గురువయ్య లు హాజరైనారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ గ్రామంలోని 400 మంది మహిళలకు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ సొంత ఖర్చుతో చీరల పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. అంతే కాకుండా కొమ్ము అశోక్ యాదవ్ కోవిడ్-19 కరోనా విపత్కర పరిస్థితిల్లో జిల్లా వ్యాప్తంగా మండలాల వారి రెక్కడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబ లకు దాదాపుగా 10 వేల మందికి పైగా నిత్యవసర సరుకులు, ఉచిత హెూమియో మందులు శానిటైజర్లు మాస్కులు పంపిణీ చేసి వారి సేవ గుణాన్ని చాటారు అని అన్నారు. చలికాలం దుప్పట్లు, మెడికల్ క్యాంపులు, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు ఇప్పించుట, అనాధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి బెంగళూరు సమీపంలో ఉన్న హుజూర్ పట్టణంలో ఇంటర్నేషనల్ ఏషియన్ అకాడమీ కల్చర్ యూనివర్సిటీలో డాక్టరేట్ పొంది, తమిళనాడు పాండిచ్చేరిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గ్లోబల్ కల్చర్ జర్మనీ వారి చే రెండవసారి గౌరవ డాక్టరేట్ పొందిన వ్యక్తి అని వారికీ అన్నారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తాసిల్దారు సదానందం, ఆర్ఐ స్రవంతి కి ఎస్సై భూమన్న కి వరల్డ్ బుక్ ఆప్ రికార్డు బుల్ బుల్ సితార ప్లేయర్ చెంచు గురువయ్య ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, కొమ్ము జయరాజు, దాడి రాజబాబు, జూనియర్ అసిస్టెంట్ దుర్గం లక్ష్మణ్, కొమ్ము సురేందర్, అడువాల సత్యనారాయణ, బోయ మహేందర్, ముదిగిరి బిరేష్, మహిళ నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ డోంగిరి రూప రాజలింగు, కుమ్మరి బుచ్చమ్మ, సునీత నాయకులు మహిళలు పాల్గొన్నారు



# నార్సింగి మున్సిపాలిటీలో కార్మికులకు దసరా బోనస్ అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటిని పరిష్కరించి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తమవంతుసాయశక్తుల కృషి చేస్తున్నామని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు అన్నారు. కోకాపేట్ కమ్యూనిటీ హాల్లో దసరా పండుగను పురస్కరించుకోని పారిశుధ్య కార్మికులకు, విద్యుత్ కార్మికులకు, వాటర్ లైన్మెన్లకు దసరా పండుగ బోనస్ను అందించారు. మొత్తం 30 మందికి కలిపి ఒకొక్కరికి మూడు వేల రూపాయల చోప్పున ఇవ్వడండ జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.శివారెడ్డి, ఏ.దుర్గేష్యాదవ్, ఆర్.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వేడుకగా జరిగాయి. 17వ వార్డులో మహిళలు ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్గౌడ్, తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ముదిరాజ్, అశోక్యాదవ్, దొడ్డు కిరణ్, వైస్ చైర్మన్ విజయబాబు, కౌన్సిలర్లు, ఉషారాణి, వాజీ వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ గండయ్యముదిరాజ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత వంసత విజయ దశశమి పథ సంచలన్

గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చార్మినార్ జోన్ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల శత వసంత విజయ దశమి పథ సంచలన్ విజయ దశమి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివకుమార్గుప్తా, లింగం సుధాకర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్రెడ్డి హజరైయ్యారు. దండ సహితి గణేష్ ధారి స్వయం సేవకుల పథ సంచలన్ స్వయం సేవకులకు దారి పోడవునా పూలు వేఇస ఘనంగా స్వాగతం పలికారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ సంఘ్ సేవకుల పాత్ర చాలా కీలకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్, రావుల భాస్కర్, సంతోష్ గౌడ్, నర్సిరెడ్డి, శ్రీకాంత్రెడ్డి, బబ్లూ, వెంకటరమణగుప్తా, పాండుయాదవ్, కొండల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదర్గూడ నందనవనంలో దుర్గామాతకు పూజలు చేసిన మాదిగ రాష్ట్ర పోరాట సమితి జాతీయ నాయకుడు వనం నర్సింహ్మా



**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదర్గూడలోని నందనవనం అపార్ట్మెంట్లో ప్రతిష్టించిన దుర్గామాతకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేపడుతున్నారు. మాదిగ రాష్ట్ర పోరాట సమితి జాతీయ నాయకుడు వనం నర్సింహ్మా ముఖ్య అతిధిగా హజరై అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విజయదశమి ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి

### నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్(క్రైం మిర్రర్):** విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని గుర్తు చేశారు. దసరా పర్వదినం పురస్కరించుకోని ఆమె ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కోటి ఆశలతో కొత్త కాంతులతో విజయదశమి రోజున రాష్ట్ర ప్రజలకు విజయం చేకూరాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు విజయపదంపై నడవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నాయకులు, ప్రజలు ఉన్నారు.

# చండూరులో ఘనంగా ఆర్ఎస్ఎస్ విజయదశమి ఉత్సవం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా చండూరులో శుక్రవారం ఆర్ఎస్ఎస్ చండూరు ఖండ విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు పట్టణంలో పథసంచలనం నిర్వహించారు. అనంతరం హైస్కూల్ మైదానంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజ్జాల భూషయ్య హాజరయ్యారు. ముఖ్య వక్త, విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ సంఘటితం కోసం ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని, ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ కు సంబంధించి అనేక విషయాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో చెప్పటాల్సిన కర్తవ్యాలను, బాధ్యతలను ఆయన తెలియజేశారు. మునుగోడు,గట్టుప్పల్ చండూరు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో స్వయం సేవకులు విచ్చేసి పాల్గొన్నారు.

## తడి-పొడి చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్ను పరిశీలించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర




**గండిపేట్(క్రైం మిర్రర్):** తడి, పొడి చెత్తను వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర అన్నారు. తడి%-%పొడి చెత్త వ్యర్థాల ప్రాసెసింగ్ను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఉదయం శంషాబాద్లోని కొత్వాల్గూడలో ఉన్న డంపింగ్యార్డులో తడి చెత్తను ఎరువగా మార్చడం, పోడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్కి తరలించడం, క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, శానిటరీ జవాన్లు రాము, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ పర్ధిధిలో పోలీసుల ఆకస్మీక తనిఖీ

## పాస్పోర్ట్, వీసా ఎక్స్పైరీ అయి కూడా ఇక్కడ ఉంటున్న ఒక మహిళ, ఇద్దరు పిల్లలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ పోలీస్స్టేషన్ పరిధిలోని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్లో పోలీసులు ఆకస్మీక తనిఖీలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ని కట్టడి చేయాలని ఆదేశాల మేరకు సన్సిటీలోని పలు కాలనీల్లో ఇతర దేశాల నుంచి వచ్చిన వ్యక్తులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో నైజీరియన్లు నివాసం ఉంటున్న పలు కాలనీలకు వెళ్లి పాస్పోర్ట్, వీసా వెరిఫికేసణ్ చేశారు. ఇందులో ఒక మహిళ వీసా పాస్పోర్ట్ ఎక్స్పైర్ కావడంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు పిల్లలకు కూడా వీసా, పాస్పోర్ట్ ఎక్స్పైర్ అయిన నేపధ్యంలో రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నారు. కాలనీలలో తనిఖీలు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు ఇతర దేశాల నుంచి వచ్చిన వారు ఎలాంటి డ్రగ్స్ కాలనీ మత్తు పదార్ధాలు కానీ ఏవైనా అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ ఉపయోగించే వారి సమాచారం పోలీసులకు అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# అయోధ్య రాముడికి అక్షర దేవళ్ల నాట్యార్చన





గండిపేట్(క్రైం మిర్రర్): అత్యద్భుతంగా రూపుదిద్దుకుంటున్న రామజన్మభూమి అయోధ్య రామ్ లల్లా ఆలయంలో మొట్టమొదటి కూచిపూడి సోలో నాట్యప్రదర్శన చేసి అక్షర దేవళ్ల చరిత్ర సృష్టించింది. శ్రీ రామ్ లల్లా తీర్థ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య వారి ఆహ్వానం మేరకు గురు డాక్టర్ భావన పెదప్రోలు శిష్య బృందం అయోధ్యలో ప్రత్యేక నృత్య ప్రదర్శన చేశారు. బండ్లగూడ జాగీర్ హిమగిరినగర్లోని శారదా కళాక్షేత్ర గురు భావన పెదప్రోలు వద్ద కూచిపూడి నృత్యాన్ని అభ్యసిస్తున్న 25 మంది విద్యార్థులు అయోధ్య రామ్ లల్లా ఆలయంలో ప్రదర్శన చేశారు . అక్షర దేవళ్ల ప్రదర్శించిన రామాయణం కూచిపూడి బ్యాలె ట్రస్ట్ సభ్యుల మన్నలను పొందింది. అయోధ్య రామ్ లల్లా వేషధారణలో అక్షర దేవళ్ల ను చూసి స్వయంగా ఆ రాముడే దిగివచ్చినట్లుగా ఉందంటూ ప్రశంసించారు. కూచిపూడి రామాయణం బ్యాలె రామ భక్తులను విశేషంగా ఆకర్షించింది. అక్టోబర్ 8న జరిగిన ఈ నృత్య ప్రదర్శనను చూసి భక్తులు తన్మయత్వం చెందారు. నేరుగా రామ్ లల్లా తీర్థ క్షేత్రంలో, గర్భగుడి ఆలయం ముందర కూచిపూడి నాట్యం చేసే అవకాశం తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని కూచిపూడి నాట్య గురు భావన పెదప్రోలు ఆనందం వ్యక్తం చేశారు. దేశం మొత్తంలోనే ఈ ఆలయంలో సోలో ప్రదర్శన చేసిన మొట్టమొదటి కూచిపూడి కళాకారిణి గా అక్షర నిలవగా , 25 మంది విద్యార్థులతో ప్రదర్శన ఇప్పించిన ఘనత దేశంలోనే తొలి డాన్స్ అకాడమీ గా శారద కళాక్షేత్ర నిలిచిందని తెలియజేశారు. గురు భావన పెదప్రోలు హైదరాబాద్ హిమగిరి నగర్ కి చెందిన శారదా కళాక్షేత్ర గురు భావన పెదప్రోలు శిష్య బృందం ఆరో తారీఖున కాశీ పుణ్యక్షేత్రంలోని గంగానది ఒడ్డున అసీఘాట్లో గంగా హారతి ఇస్తున్న సమయంలో, 8న అయోధ్యలో నాట్య ప్రదర్శన చేశారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి





**ఇది స్కూలు కాదు దేవాలయం**

**అభివృద్ధి విషయంలో తెలంగాణ మొత్తం మునుగోడుని చూసి వెళ్లాలి**

**కులం లేదు మతం లేదు మనమంతా ఒక్కటే**

**మునుగోడు అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్న**

మునుగోడు క్రైమ్ మిర్రర్ : కులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటి బేధాలు లేకుండా చేయడమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామములో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శుక్రవారం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అదనపు కలెక్టర్ పూర్ణచందర్రావు, డిసిసిబి చైర్మన్ కుమ్మ శ్రీనివాస్ రెడ్డి లు వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఇది స్కూల్ కాదు దేవాలయమని,మండలానికి ఆరు పాఠశాలల చొప్పున 50 పాఠశాలలు కట్టించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.అభివృద్ధి విషయంలో తెలంగాణ మొత్తం వచ్చి మునుగోడును చూసి వెళ్లాలి అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో విద్యా వైద్య విషయంలో నిర్లక్ష్యం జరిగింది. దానిని సరి చేయాల్సిన బాధ్యత నాతోపాటు మీ అందరి పైన ఉందనీ ,తెలంగాణ మొత్తం మాట్లాడుకుంటున్నారు 119 మంది ఎమ్మెల్యేలలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా బెల్ట్ షాపులు మూసి వేయలేదని,అది మునుగోడు ఎమ్మెల్యే మాత్రమే చేశారన్నారు. మీ గ్రామాల అభివృద్ధి జరగాలంటే విద్య వైద్యం వికసించాలంటే ప్రజలందరూ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరించాలనీ సూచించారు. గతంలో కులమత బేధాలు లేకుండా అందరూ ఒకే చోట చదువుకున్నాం మళ్లీ ఇప్పుడు అదే పద్ధతిలో ఈ కొత్త స్కూల్స్ ప్రారంభిస్తున్నాం.కులమత బేధాలు తారతమ్యాలు హెచ్చుతగ్గులు గొప్ప పేద లాంటివి ఏవి ఉండకుండా చేయాలి అంటే ఇటువంటి స్కూల్స్ రావాలనీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు స్కూలు మంజూరు చేసినందుకు మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు



తెలిపారు. మునుగోడు ప్రజలకు రావలసిన హక్కుల విషయంలో నిధుల విషయంలో అభివృద్ధి విషయంలో ఏ త్యాగానికైనా ఏ పోరాటానికైనా సిద్ధమే రాజీ పడేది లేదు అని తేల్చిచెప్పారు.మునుగోడు అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ఆలోచన చేస్తున్న,జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సోదరులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రాజెక్టుల విషయంలో అభివృద్ధిలో రాజీ పడడం లేదు. అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒక ప్రాథమిక పాఠశాల ఉంటేనే గగనం అనే ఈ కుగ్రామానికి ఒక గొప్ప పాఠశాలను తీసుకురావడం అంత సులువు కాదు.నిన్న సాయంత్రం ఐదు గంటల వరకు కూడా మాకు ఈ స్కూలు మంజూర అయిందన్న విషయం తెలియదు.నేను అధికారిని అయినప్పటికీ మీ కృషికి కృతజ్ఞతలు సార్ అని అభినందించారు..ఇలాంటి కార్యక్రమం చేసే ఆశీర్వచనం భగవంతుడు అందరికీ ఇవ్వడన్నారు.విద్య ద్వారా మేము ఈ సీట్లో కూర్చున్నాము.విద్య ద్వారానే సమాజం ముందుకు వెళుతుంది..రాబోయే కాలంలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఎడ్యుకేషన్ ఇక్కడ లభిస్తుంది అన్నారు..చండూరు ఆర్డీవో మునుగోడు ఇన్చార్జి డిపిఓ, వివిధ శాఖల అధికారులు,మాజి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిషాసుర మర్దిని దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి





సంస్థాన్ నారాయణపూర్, అక్టోబర్ 11( క్రైమ్ మిర్రర్): దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద ట్రస్ట్ లో దుర్గదేవి శరన్నవ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన దుర్గాదేవి తొమ్మిదో రోజు సందర్భంగా మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఆశ్రమం లో దుర్గామాత అమ్మవారికి పూజ కార్యక్రమాలు యజ్ఞ ఓమాలు నిర్వహించారు.అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి దీక్ష తీసుకున్న భవాని స్వాములు భక్తులు ప్రజలు పూజ కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత కు ఒడి బియ్యం పోసి తీర్థ ప్రసాదం తీసుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో గణం నర్సింహ్మా-లక్ష్మి కురుమ దంపతులు,జక్కిడి మధుసూదన్ రెడ్డి-మమత దంపతులు, జెక్కిడి సుదర్శన్ రెడ్డి-భవాని దంపతులు, కొత్త శ్రీను- గాయత్రి దంపతులు పూజలు నిర్వహించి కుంకుమ అర్చన లో పాల్గొన్నారు.





## బెంగాల్ కమిటి ఆధ్వర్యంలో దసరా, బతుకమ్మ ఉత్సవాలు

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బెంగాల్ కమిటి ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్దేవ్పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్రెడ్డి హాజరైయ్యారు. అందరూ కలిసికట్టుగా ఇంత ఐక్యమత్యంతో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రజలందరు ఆనందోత్సవాల మధ్య పండుగలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, మైటీ, మదుల, చక్రభారతి, మహేష్యాదవ్, సాయిపవన్, సాయి, నవీన్, అమర్, శివ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):మొయినాబాద్ మండలం శ్రీరాంనగర్ లోని హనుమాన్ దేవస్థానం వద్దగల దుర్గామాత నిమజ్జనాన్ని పురస్కరించుకొని అయోధ్య సేన యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహిషాసురమర్థిని అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు చేసి అన్నదాన కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,తదితరులున్నారు.

## బర్త్ డే సందర్భంగా బట్టల పంపిణి

చేవెళ్ల(క్రైమ్ మిర్రర్):మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి అనే యువకుడు తన జన్మదినం పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్మికులకు,రక్తమైసమ్మ దేవాలయం వద్ద సేవ చేసుకునే వారికి నూతన వస్త్రాలు అందజేశారు.వీరి మధ్యలో జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.గ్రామ పరిశుభ్రతలో పారిశుద్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని రవీందర్ రెడ్డి కొనియాడారు.



# రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగా

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపన

## మారనున్న విద్యారంగ పరిస్థితులు

## పేదల విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన




**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పునాదిరాయి వేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. చిత్తశుద్ధితో పేదల అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అందుకే ఇలాంటి పాఠశాలలు 28 ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మౌలిక సదుపాయలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పథకం కింద రూ.657 కోట్లు కేటాయించినట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్కూళ్లు పెట్టి వసతులు కల్పించలేదన్నారు. ఇప్పుడు తాము మాత్రం రూ.125 నుంచి రూ.150 కోట్లతో అద్భుతమైన నిర్మాలు చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేయబోయే స్కూల్‌కు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం మల్ల భట్టి విక్రమార్క. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. వాటిని సరిచేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడించారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బోధన అందిస్తామన్నారు. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ దశల వారీగా మిగతా నియోజకవర్గాల్లో కూడా కట్టిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలంలో అడవి సోమన్ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యతోపాటు మిగతా రంగాల అభివృద్ధి కోసం తాము సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు శ్రీధర్ బాబు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు అప్పులు పెరిగాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. పేదలకు ఉన్నత విద్యా కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు యా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం వద్ద నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. సుమారుగా 20 ఎకరాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాతన సౌకర్యాలు కల్పిస్తారు. రెండు అంతస్తుల్లో క్లాస్ రూమ్‌లు, మూడు అంతస్తుల్లో బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, 5 అంతస్తుల్లో సిబ్బందికి వసతి సౌకర్యాలు.. ఇలా వేర్వేరు బ్లాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు ఉండేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే లైబ్రరీలో 5వేల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. 900 మంది ఒకేసారి కూర్చుని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను నిర్మించనున్నారు.



# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు....

## దేశం కోసం పని చేసే స్వచ్ఛంద సంస్థ ఆర్ఎస్ఎస్

## 75 దేశాలకు విస్తరించిన సంఘం...

## ఆకట్టుకున్న పద సంచాలన్

## లిబేతి కన్నయ్య నల్లగొండ విభాగ్ శారీరఖ్ ప్రముఖ్

క్రైమ్ మిర్రర్, పాలకీడు : దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని నల్గొండ విభాగ్ శారీరఖ్ ప్రముఖ్ బేతి కన్నయ్య అన్నారు . సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు శ్రీ విజయ దుర్గా దేవి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజం ఐక్యత కోసం దేశ రక్షణ కోసం డాక్టర్ హగ్డేవార్ మహారాష్ట్ర నాగపూర్ పట్టణంలో 1925న విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించారని చెప్పారు. నాటినుండి నేటి వరకు అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. పర్యావరణ కాపాడుకోవాలని, స్వదేశీ వస్తువులనే వాడాలని, దేశం పట్ల భక్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. కరోనా సమయములో సైతం ప్రాణాలు పణంగా పెట్టి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించారని. నేడు 75 దేశాలలో సంఘం విస్తరించిందని ఆయన తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవరణ నుండి ప్రారంభమైన పద సంచలన్ పట్టణ పురవీధులలో నుండి శ్రీ విజయ దుర్గా దేవి ఆలయానికి చేరుకున్నది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సంఘ చాలక్ అంకతి అప్పయ్య, ముఖ్య అతిథి కొనతం సత్యనారాయణ రెడ్డి మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ కోటేశ్వరరావు, కొనతం సీతారాంరెడ్డి, రాచకొండ శేఖర్, గంట సంపత్, సంకల మద్ది, సపావత్ రాము ,సత్యనారాయణ రెడ్డి, తాళ్లూరి రమేష్ ,తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, నోముల మల్లేశం,గెల్లి శ్రీనివాస్, మాశెట్టి మోహన్, నీల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# జాన్ పహాడ్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

## మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి......

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మ వారికీ పూజలు నిర్వహణ.....

## కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ గోపాల్, జిల్లా నాయకులు మోతిలాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావు.......





**క్రైమ్ మిర్రర్,పాలకీడు:** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం దుర్గా దేవి అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మాలోత్ మోతిలాల్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గా దేవి ఆశీస్సులతో మండల ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు సైదా నాయక్,మహిళ నాయకురాలు జ్యోతి,ఉమ యూత్ నాయకులు శ్రీకాంత్, సుబ్బు గౌడ్,శేషు,రమేష్ గ్రామ పెద్దలు కోటయ్య తదితరులు పాల్గొన్నారు....

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# దసరా ధమాకా!



## నేడు ఉప్పల్‌లో భారత్, బంగ్లా మూడో టీ20
## సిరీస్ క్లీన్‌స్వీప్‌పై కన్నేసిన టీమ్ఇండియా .. మ్యాచ్‌కు వర్షం ముప్పు

**హైదరాబాద్‌లో దసరా ధమాకాకు రంగం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియంలో నేడు భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడో టీ20 పోరుకు సమయం ఆసన్నమైంది. ఇప్పటికే సిరీస్ కైవసం చేసుకున్న టీమ్ఇండియా క్లీన్‌స్వీప్‌పై కన్నేస్తే..కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని బంగ్లా ఆరాటపడుతున్నది. పొట్టిపోరులో అవకాశాలను అందిపుచ్చుకుంటూ కుర్రాళ్లు కేక పుట్టిస్తున్న వేళ రిజర్వ్ బెంచ్‌ను రంగంలోకి దింపేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ పావులు కదుపుతున్నది. ఢిల్లీ టీ20లో దుమ్మురేపిన నితీశ్‌రెడ్డి సొంతగడ్డపై సత్తాచాటాలన్న కసితో ఉన్నాడు. టీమ్ఇండియాకు కనీస పోటీనిచ్చేందుకు బంగ్లా పట్టుదలతో ఉన్నది. శనివారం జరిగే మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కల్గించనుందన్న వార్త అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నది.**

హైదరాబాద్: భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడో టీ20 పోరుకు ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం అన్ని హంగులతో సిద్ధమైంది. దసరా పర్వదినమైన శనివారం ఇరు జట్ల మధ్య ఆసక్తికపోరు జరుగనుంది. గ్వాలియర్, ఢిల్లీ విజయాలతో మంచి ఊపుమీదున్న టీమ్ఇండియా..హైదరాబాద్‌లోనూ అదే ప్రదర్శన పునరావృతం చేయాలని చూస్తున్నది. పరుగుల వరద పారే ఉప్పల్ పిచ్‌పై ఎవరిది ఆధిపత్యమో మరికొన్ని గంటల్లో తేలనుంది. అయితే వాతావరణ శాఖ అంచనాల ప్రకారం శనివారం మ్యాచ్‌కు వర్షం అంతరాయం కల్గించే అవకాశాలు ఉన్నాయి.

**క్లీన్‌స్వీప్ లక్ష్యంగా:** సొంతగడ్డపై తమకు తిరుగులేదని నిరూపించుకునేందుకు భారత్ మరోమారు సిద్ధమైంది. ప్రత్యర్థి ఎవరైనా సిరీస్ మన ఖాతాలో చేరాలన్న ఏకైక లక్ష్యంతో ముందుకెళుతున్నది. ఇప్పటికే సిరీస్ దక్కించుకున్న టీమ్ఇండియా..మూడో పోరుకు మార్పులు, చేర్పులు చేసే చాన్స్ ఉంది. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుడుతున్న శాంసన్ స్థానంలో జితేశ్‌శర్మను, వరుణ్ చక్రవర్తికి బదులు రవి బిష్ణోయ్‌ను, మయాంక్ స్థానంలో హర్షిత్‌రానాను తుది జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ టీ20లో అదరగొట్టిన తెలుగు ఆల్‌రౌండర్ నితీశ్..సొంత ఇలాఖాలో సత్తాచాటాలన్న పట్టుదలతో ఉన్నాడు.

**పరువు కోసం:** సిరీస్‌లో భారత్‌కు కనీసం పోటీనివ్వలేకపోతున్న బంగ్లా కనీసం పరువైనా దక్కించుకోవాలని చూస్తున్నది. టెస్టు సిరీస్‌తో పాటు టీ20ల్లో వరుస ఓటములతో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన బంగ్లా..చివరి పోరులో రాణించేందుకు సర్వశక్తులు ఒడ్డనుంది. బంగ్లా తరపున మహ్మదుల్లా తన ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు.

## రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు

### రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి
### టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని




భారత క్రికెట్ చరిత్రలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఏకంగా మూడు డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించాడు కెప్టెన్ రోహిత్ శర్మ. 2007లో వన్డేల్లో అరంగేట్రం చేసిన రోహిత్.. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడు. ఆ తర్వాత అతడి నాలుగో వన్డే మ్యాచ్ నుంచి జట్టులో ఓపెనర్‌గా ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 93 బంతుల్లో 83 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ దూకుడు ప్రదర్శనతో భారత జట్టు 48 ఓవర్లలోనే 258 పరుగులు చేసి 3-1 తేడాతో సిరీస్‌ని దక్కించుకుంది. అయితే తాజాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ ఆటతీరుని గుర్తు చేసుకున్నాడు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ. రోహిత్ శర్మకు టాలెంట్ దేవుడిచ్చిన బహుమతి అంటూ కొనియాడాడు. 'రోహిత్ శర్మ అద్భుతంగా ఆడగలడు. అతడి ఆటతీరుకి నేను చాలా సంతోషిస్తున్నాను. అతడికి టాలెంట్ దేవుడిచ్చిన బహుమానం. ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం రోహిత్‌కి చాలా అవసరం. జట్టులో గొప్ప స్థాయికి చేరుకోవడానికి ఇలాంటి ప్రదర్శన ఆత్మవిశ్వాసాన్నిస్తుంది. వ్యక్తిగతంగా అతడు ఆడే విధానానికి నేను చాలా ఆనందంగా ఉన్నాను. అప్పుడు రోహిత్, మనోజ్ తివారిలు జట్టులో ఓపెనర్లుగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కచ్చితంగా దూకుడుగా ఆడేవాళ్లు ఉండాలనుకున్నాం. మనోజ్ అలాంటి ప్రదర్శన చేయలేదు. కాబట్టి రోహిత్ దాన్ని సవాలుగా తీసుకున్నాడు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓపెనర్‌గా మంచి ప్రదర్శనలు ఇస్తున్నాడు' అంటూ ధోనీ రోహిత్‌ను ప్రశంసించాడు. కాగా రోహిత్ 265 వన్డే మ్యాచ్‌ల్లో 10,866 పరుగులు చేశాడు. ఇదిలా ఉండగా, హిట్‌మ్యాన్ తన 16ఏళ్ల కెరీర్‌లో ఎన్నో




## తొలి టి20లో నితీశ్ కు తుది జట్టులో చోటు

ఆడింది ఒకే ఒక్క ఐపీల్ సీజన్.. కానీ అదరగొట్టాడు.. ఆడుతున్నది రెండో అంతర్జాతీయ మ్యాచే.. కానీ దుమ్మరేపాడు.. టి20ల్లో బంతిని ఎలా కొట్టాలో చూపుతూ.. ఇన్నింగ్స్ గేర్ ఎలా మార్చాలో చెబుతూ.. చెలరేగిపోయాడు. ఇదంతా తెలుగు క్రికెటర్ నితీశ్ కుమార్ రెడ్డి గురించి. కేవలం 21 ఏళ్లున్న ఈ కుర్రాడు బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టి20లో ఎలాంటి బాదుడు బాదాడో అందరూ చూశారు. ఏడు సిక్సర్లతో విధ్వంసాన్ని రుచి చూపించాడు. ఏమాత్రం బెరుకు లేకుండా కళ్లు చెదిరే షాట్లతో బౌలర్లను బెంబేలెత్తించాడు. అటు అభిమానులను ఉర్రూతలూగించాడు. కుదురుకోవడానికి కొంత సమయం తీసుకున్నా.. బాదుడు మొదలెట్టాక తగ్గలేదు. అన్నీ చక్కటి క్రికెటింగ్ షాట్లే. అన్నీరకరకాల షాట్లే. నితీశ్ కుమార్ రెడ్డి 2024 ఐపీఎల్ సీజన్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున మంచి ప్రదర్శన చేశాడు. దీంతో ఆ వెంటనే జింబాబ్వే టూర్ కు ఎంపిక చేశారు. కానీ, గాయం కారణంగా ఆడలేకపోయాడు. అలా అప్పుడు మిస్ అయిన లక్.. ఇప్పుడు తన్నుకుంటూ వచ్చింది. బంగ్లాదేశ్ తో మూడు టి20ల సిరీస్ కు ప్రకటించిన జట్టులో నితీశ్ ఉన్నాడు. కానీ.. కూర్పు కారణంగా తుది జట్టులో ఆడించడం కష్టమే అయింది. ఇంతలో అనుకోని విధంగా ఆల్ రౌండర్ శివమ్ దూబె గాయపడ్డాడు. అతడి స్థానంలో మరో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు చోటు దక్కినా.. అతడు జట్టుతో చేరేసరికి టైం పట్టింది. ఈ నేపథ్యంలోనే తొలి టి20లో నితీశ్ కు తుది జట్టులో చోటు దొరికింది. ఆ మ్యాచ్ లో మెరుగ్గా ఆడడంతో రెండో మ్యాచ్ లోనూ అవకాశం ఇచ్చారు.రెండో టి20లో నితీశ్ స్థానంలో తిలక్ వర్మను ఆడిస్తారని అందరూ భావించారు. జట్టు మేనేజ్ మెంట్ విన్నింగ్ ఎలెవెన్ ను మార్చకూడదని భావించిందో ఏమో..? నితీశ్ కు మరో అవకాశం ఇచ్చింది. దీనిని అతడు రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. నమ్మకాన్ని నిలబెట్టాడు. కాగా, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ నితీశ్ ను అత్యంత కీలకమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు పంపింది టీమ్ మేనేజ్ మెంట్. అతడు దీనికి సంపూర్ణ న్యాయం చేశాడు. జట్టులో గొప్ప బ్యాటర్ ఆడే స్థానంలో బ్యాటింగ్ దిగినా ఒత్తిడికి గురికాలేదు.

## నాకు వ్యక్తిగత కోచ్ కావాలి

న్యూఢిల్లీ: అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగ్గా రాణించేందుకు తనకు వ్యక్తిగత కోచ్ కావాలని భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ పేర్కొంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన నిఖత్..లీగ్ దశలోనే వైదొలిగింది. చైనా బాక్సర్ వుయు చేతిలో ఓమితో మెగాటోర్నీ ఉంచి అనూహ్యంగా నిష్క్రమించింది. అయితే తన లోపాలపై దృష్టి పెట్టిన నిఖత్ తిరిగి పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ 'ఎవరూ కూడా అంత పర్‌ఫెక్ట్ కాదు. ఆ రోజు నాది కాదు. అన్‌సీడెడ్‌గా పోటీకి దిగిన నాకు తొలి రౌండ్లలోనే అత్యుత్తమ బాక్సర్ ఎదురైంది. ఇదంతా ఒక ఎత్తు అయితే గతంలో నా చేతిలో ఓడిన వాళ్లు పతకాలు గెలువడం చాలా బాధ కల్గించింది. నిజాన్ని అంగీకరించి ముందుకు సాగాల్సిందే. నాకు ఒక వ్యక్తిగత కోచ్ కావాలి. అందుకోసం వెతుకుతున్నాను. నన్ను మరింత మెరుగ్గా మలిచే కోచ్ కోసం చూస్తున్నాను. విదేశాల్లో కోచింగ్ తీసుకునేందుకు ఆసక్తిగా ఉన్నాను' అని అంది.



## ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన పాక్

### మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ముందంజ




ముల్తాన్: ఇంగ్లండ్ చారిత్రక విజయంతో కదంతొక్కింది. పాకిస్థాన్‌తో తొలి టెస్టులో ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. పరుగుల వరద పారిన ముల్తాన్ పిచ్‌పై ఇంగ్లిష్ జట్టు అన్నింటా ఆధిపత్యం ప్రదర్శించింది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన పాక్..220 పరుగులకు పరిమితమైంది. ఓవర్‌నైట్ బ్యాటర్లు సల్మాన్‌అలీ ఆగా(63), ఆమెర్ జమాల్(55 నాటౌట్) అర్ధసెంచరీలతో పోరాడే ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. వీరిద్దరు ఇంగ్లండ్ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ విజయాన్ని ఆలస్యం చేసే ప్రయత్నం చేశారు. ఏడో వికెట్‌కు సల్మాన్, జమాల్ కలిసి 109 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే స్పిన్నర్ జాక్ లీచ్(4/30) విజృంభణతో పాక్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి తొలి సెషన్‌లో మ్యాచ్‌ను ఇంగ్లండ్‌కు అప్పగించేసింది.



# పత్రికల కొనుగోళ్లు..ప్రకటనల్లో భారీ అవినీతి

## అన్నింటిపైనా విచారణ చేయిస్తున్నాం

## కొత్త ఛాంబర్‌లోకి ప్రవేశించిన మంత్రి పార్థసారథి



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వ హయాంలో పత్రికల కొనుగోళ్లు, ప్రకటనల విషయంలో అవతవకలు జరిగాయని, నిధులు అక్రమంగా మళ్లాయని సమాచార,, గృహనిర్మాణ శాఖమంత్రి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం మంచి రోజు కావడంతో ఆయన తన పేషీలోకి ప్రవేశించారు.గత వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అత్తారింటికి దారేది తరహాలో రాష్ట్రంలోని సంపద అంతా తన ఇంటికి వచ్చేలా గత పాలకులు ప్రణాళికలు రచించుకున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి పార్థసారథి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తన చాంబర్ పనులు పూర్తికాకపోవడంతో తాత్కాలిక చాంబర్‌లో విధులు నిర్వహించారు. తాజాగా చాంబర్ పనులు పూర్తవ్వడంతో ఇవాళ కొత్త చాంబర్‌లోకి మారారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పరిపాలనలో చేసిన తప్పులను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని తెలిపారు.జగన్ ప్రభుత్వ హయంలో ఐ అండ్ పిఆర్ శాఖ, అడ్వర్టయిజ్‌మెంట్ విషయంలో అవలంబించిన విధానాన్ని మంత్రి తప్పుపట్టారు. గత ప్రభుత్వ హయంలో 200 రూపాయలు ఓ పత్రిక కొనుగోలు చేయాలని ఇచ్చారని.. దానిపై విచారణ జరుగుతోందన్నారు. అది కూడా ఫలానా పత్రిక కొనాలని అనధికారికంగా నిర్దేశిరచారనే సమాచారం ఉందన్నారు. అందుకే ముందుగా 200 రూపాయలు ఇచ్చే జీవోను రద్దు చేశామని వెల్లడించారు. కొన్ని పత్రికలకు అర్హత లేకపోయినా కోట్ల రూపాయలు ప్రకటనలు ఇచ్చారని, ఇంకొన్ని పత్రికలు న్యూట్రల్‌గా ఉన్నా యాడ్స్ ఇచ్చి పేమెంట్ చేయలేదని.. చివరకు వారే వెనెక్కి తగ్గేలా నీచమయిన పద్ధతిని అవలంబించారని మంత్రి కొలుసు మండిపడ్డారు. తనకు మంత్రిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేష్‌కు, డిప్యూటీ సిఎం పవన కళ్యాణ్, ప్రధాని మోదీకి మంత్రి కొలుసు పార్థ సారథి ధన్యవాదాలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వం నుంచి వచ్చిన పరిస్థితులు చక్కదిద్దాడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్టాన్ని అప్పుల ఊబిలో దించేసి.. ఆదాయ వనరులు వచ్చే అవకాశాన్ని, అభివృద్ధి చేకుండా చేశారని ఆరోపించారు. యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు రాష్టాన్ని పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారని, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హమీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం, మూడు నెలల బకాయిలను కలిపి రూ.7 వేలు ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థ సారథి గుర్తు చేశారు. మంచి నాయకత్వం రాష్ట్రానికి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మంచి ఫలితాలు తేగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకే రోజున 65 లక్షల మందికి పెన్షన్‌ను ప్రభుత్వోద్యోగులకు పంపిణీ చేశారని, గతంలో బకాయిలు ఉన్నాయి కదా .. ఈ ప్రభుత్వానికి భాద్యత లేదు అని భావించ లేదన్నారు. రైతులు ఇబ్బందులు పడోద్దని భావించామని, అందుకే గత ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1600 కోట్లు రైతులకు బకాయిలు ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేశామని, పాఠశాలల్లో విద్య బ్రహ్మండంగా చేశాం అని చెప్పారు. కేవలం బిల్డింగ్‌లు, రంగులు, గోడల నిర్మాణం తప్పితే ఏమీ చేయలేదని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్య అంటే భవనాలు, రంగులు కాదని, విజ్ఞానాన్ని పంచడమని, 16,700 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ కోసం చర్యలు తీసకుంటున్నామని మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. అభివృద్ధిని అందిపుచ్చుకునేలా యువతి యువకులను సిద్ధం చేయాలని, పౌరుల తలసరి ఆదాయాన్ని, జిడిపిని పెంచాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలను కేవలం సంక్షేమ పథకాలపైనే ఆధారపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటుచేస్తున్నామని, మేము బ్రహ్మండంగా చేశామని గత ప్రభుత్వం చెపుతూ ఆ పేరుపై దోపిడీ చేసిందని ఆరోపించారు. పదిన్నర లక్షల కోట్ల రూపాయలు అప్పుల ఊబిలోకి రాష్టాన్ని గత ప్రభుత్వం దించేసిందని విమర్శించారు. చివరికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో కరెప్షన్ లేదని, గత పాలకులు చెపుతూ కరప్షన్‌ను కేంద్రీకృతం చేశారన్నారు. అత్తారింటికి దారేది తరహాలో అంతా తమ ఇంటికే అని వ్యవహరించారని, కరప్షన్‌ను కూడా విప్లవాత్మక పద్దతుల్లో గత ప్రభుత్వం చేసిందని విమర్శించారు. హౌసింగ్ విషయంలో కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ ప్రభుత్వం దారిమల్లించిందని,, పేదలకు అన్యాయం చేసిందని మంత్రి కొలుసు పార్థ సారథి విమర్శించారు. చంద్రబాబు హయంలో రెండున్నర లక్షల యూనిట్లు ఉంటే దాన్ని లక్ష 80 వేలకు చేర్చారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు గృహనిర్మాణంలో 50 వేల నుండి లక్షరూపాయలు అధనంగా ఇచ్చినదాన్ని లేకుండా చేశారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఏ పేదవాడు ఇళ్లు లేదని అనకూడదని సిఎం చంద్రబాబు చెప్పారని.. ఆదిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టులు రాష్ట్ర అభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని, వార్తలను ప్రజలకు చేరవేస్తున్నారని, వారికి ఇళ్ల స్థలాలే కాకుండా ఏ విధంగా మేలు చేయాలి అనేది ఆలోచించి రావాలని సిఎం చంద్రబాబు రివ్యూలో చెప్పారని మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు. ఎన్నికల్లో చెప్పిన హమీలు అన్ని నెరవేర్చుతున్నామని, 2029 కల్లా రాష్ట్ర జిడిపి, ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచడానికి కృత నిశ్చయంతో ఉన్నామని, ఎన్నికల హమీలు అన్ని నెరవేర్చడంలో ముందుకు వెళతామని మంత్రి కొలుసు పార్థ సారథి స్పష్టం చేశారు.

# తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు

## విద్యుద్దీపకాంతుల్లో తిరుమల గిరులు

**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు చేరుకున్నాయి. శుక్రవారం చక్రతాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. కోనేటిలో భక్తుల స్నానాలకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విద్యుత్ శాఖ తిరుమలలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలతో తిరుమల కొండ వైకుంఠాన్ని తలపిస్తోంది. వైకుంఠం భువికి దిగివచ్చిందా అన్న చందంగా విద్యుత్ కాంతులతో తిరుమల కొండ భక్తులను కనువిందు చేస్తోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహన సేవలను వీక్షించేందుకు వచ్చిన లక్షలాదిమంది భక్తులను ఆకట్టుకునేందుకు శ్రీవారి ఆలయాన్ని ప్రత్యేకమైన పార్కన్ , ఫకాడ్ లైటింగ్ తో టీటీడీ అలంకరించింది. రంగురంగుల కాంతులతో శ్రీవారి ఆలయ గోడలను, మహాద్వార గోపురం, మాడ వీధులు, ముఖ్యమైన కూడళ్లు, ఆర్చిల వద్ద భక్తులు మైమరచేలా విద్యుత్ వెలుగులను శోభాయమానంగా అలంకరించారు. తిరుమలలోని ఇతర ఆలయాలు, గా÷-డ్గ÷న్లు, చెట్లను కూడా ప్రత్యేక విద్యుత్ కాంతులతో సినిమా సెట్టింగ్ లను అలంకరణలు చేశారు. పురాణాలు, ఇతిహాసాల్లోని దేవతల రూపాలతో తిరుమల కొండ మొత్తం విద్యుత్ బోర్డులు ఏర్పాటు చేయడంతో భక్తులకు వైకుంఠంలో ఉన్న అనుభూతి కలుగుతోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలను కలియుగ వైకుంఠంగా అనుభూతి కలిగించేలా విద్యుత్ అలంకరణలకు టీటీడీ రూ.2.20కోట్లు మంజూరు చేసింది. శ్రీవారి ఆలయ ప్రాంగణం, కళ్యాణ వేదిక, కూడళ్ల వద్ద టీటీడీ 14 భారీ ఎలక్ట్రికల్ బోర్డులు, 30 చిన్న ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేసింది. లక్ష్మీ వేంకటేశ్వర, సీతా రాములు, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణు, విశ్వరూపం, దశావతార రూపాలను భారీ ఎలక్ట్రికల్ బోర్డులతో ఏర్పాటు చేశారు. అష్ట లక్ష్ములు, తుంబూరుడు, అన్నమాచార్యుడి వంటి ఇతర రూపాలతో మరో 30 ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేశారు. భక్తులకు విస్మయం కలిగేలా విద్యుత్ కాంతుల అలంకరణకు 100 మందికి పైగా టీటీడీ విద్యుత్ శాఖ సిబ్బంది నెలరోజులకు



పైగా తీవ్రంగా శ్రమించారు. విద్యుత్ అలంకరణలపై టీటీడీ ఈఓ జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులను బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలియజేశారు. భక్తులు వాహన సేవలను తిలకించేందుకు తిరుమలలోని శ్రీవారి ఆలయ మాడ వీధులు, మ్యూజియం, వరహాస్వామి రెస్ట్ హౌస్, అన్నదానం కాంప్లెక్స్, రాంభగీచా, ఫిల్టర్ హౌస్, ఇతర ప్రాంతాల్లో 32 భారీ డిజిటల్ స్క్రీన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు విచ్చేసిన భక్తులను ఆకట్టుకునేలా జీఎన్సీ ఏరియాతో పాటు పలు పార్కుల్లో దేవతా రూపాలతో ప్రత్యేక ఎలక్ట్రికల్ కటౌట్ లు ఏర్పాటు చేశారు. తిరుమలలోనే కాకుండా తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం, బస్టాండ్, రైల్వే స్టేషన్ స్వాగత తోరణాల వద్ద ప్రత్యేకమైన విద్యుత్ అలంకరణలను టీటీడీ ఏర్పాటు చేసింది.

# పాలనలో వేగం పెంచేలా కీలక నిర్ణయాలు

### పాలసీలు రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పాలనలో వేగం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను విభజించి పరిష్కారంపై ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. మొత్తంగా 49 అంశాల్లో ఆర్థికేతర సమస్యలను అధికారులు గుర్తించారు. ఆర్థిక పురోగతిలో భాగంగా 24 పాలసీలు రూపొందించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రాభివృద్ధి, విజన్ డాక్యుమెంట్లు, గ్రోత్ పాలసీలో భాగంగా విధాన పత్రాల రూపకల్పన చేయనుంది. ఈ మేరకు ఆర్థికేతర అంశాల పరిష్కారం, పాలసీల రూపకల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్ని ప్రభుత్వ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 30లోగా తీసుకున్న చర్యలు, పాలసీల రూపకల్పన వివరాలను సమర్పించాలని సీఎస్ ఆదేశించారు. వచ్చే కేబినెట్ భేటీలో ఆర్థికేతర అంశాల పరిష్కారం, విధానాల రూపకల్పనపై చర్చ ఉంటుందని సీఎస్ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది.

# శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

## సిద్ధిదాయిని అలంకారంలో శ్రీ భ్రమరాంబికాదేవి

**నంద్యాల,(క్రైమ్ మిర్రర్):** శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం నాటికి ఉత్సవాలు తొమ్మిదవరోజుకు చేరుకున్నాయి. మహోత్సవాల్లో భాగంగా సిద్ధిదాయిని అలంకారంలో శ్రీ భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి శ్రీ స్వామి అమ్మవారికి ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అశ్వవాహనంపై ఆశీనులై పూజలందుకొనున్న అది దంపతులు.. రాత్రి క్షేత్ర పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. కాగా ఎనిమిదో రోజు గురువారం భ్రమరాంబిక అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అత్యంత శాంతమూర్తిగా కొలువైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం వాహనసేవలో భాగంగా మల్లికార్జునస్వామి, భ్రమరాంబికాదేవి నందివాహనంపై దర్శనమిచ్చారు. శ్రీశైలంలో భక్తుల రద్దీ పెరిగింది దసరా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కావడంతో మల్లన్న క్షేత్రం భక్తులతో కళ కళలడుతోంది. భక్తులు వేకువజామునుంచే పవిత్ర పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయ క్యూలైన్‌లలో.. కంపార్టుమెంట్లలో బారులు తీరారు. దీంతో శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు 3 నుంచి 4 గంటల సమయం పడుతోంది. భక్తులు శ్రీస్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్ది అధికంగా ఉండటంతో క్యూ లైన్స్,కంపార్టుమెంట్లలో అల్పాహారం, పాలు, బిస్కెట్లు మంచి నీరు ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## మహా రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి



**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు.మరోవైపు తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలకుపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనం కోసం 26 కంపార్ట్‌మెంట్లలో వేచివున్నారు భక్తులు. గురువారం 60వేల775 మంది శ్రీవారిని దర్శించుకోగా..రూ.3 కోట్లకుపైగా హుండీ ఆదాయం వచ్చింది.

# టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా

## బోర్డు ఏకగ్రీవ నిర్ణయంతో ఊహాగానాలకు చెక్




**ముంబై,(క్రైమ్ మిర్రర్):** టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. నోయల్ రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66శాతం వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్÷-సక్రు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా / టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.

# మద్యం దరఖాస్తుల వెల్లువ

## ప్రభుత్వానికి 1600కోట్ల ఆదాయం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీలో కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు గడువు శుక్రవారంతో ముగిసింది. దరఖాస్తుకు శుక్రవారం చివరిరోజు కావడంతో పెద్ద ఎత్తున ఆశావహులు దరఖాస్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. శుక్రవారం ఒకే రోజు 20వేల వరకు దరఖాస్తులు రావచ్చని అంచనా. దాంతో ప్రభుత్వానికి రూ.1600కోట్లకుపైగానే ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా, అల్లూరి జిల్లాలో అత్యల్పంగా దరఖాస్తులు వచ్చాయి. నిన్నటి వరకు ఎన్టీఆర్ జిల్లాలో 113 మద్యం దుకాణాలకు 4,839 మంది.. అల్లూరి జిల్లాలో 40 మద్యం దుకాణాలకు 869 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. అయితే, అమెరికా, యూరప్ నుంచి సైతం పలువురు మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మద్యం దుకాణాల కోసం శుక్రవారం రాత్రి 7 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం 12 గంటలలోగా డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకు డీడీలతో ఎక్సైజ్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యాలయాలకు వచ్చే వారంతా తప్పనిసరిగా సాయంత్రం 7లోగా చేరుకోవాలని.. టికెట్లు అందించి.. దరఖాస్తులను స్వీకరిస్తామని.. ఆ తర్వాత వచ్చే వారికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

# షాపింగ్ మాల్స్‌కు డిమాండ్

## 2024-27లో 55 మిలియన్ ఎస్ఎఫ్‌టీ అవసరం

## 18 మిలియన్ ఎస్ఎఫ్‌టీయే సరఫరా.. కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా టాప్%-%8 పట్టణాల్లో 2024%-%27 మధ్య కాలంలో 18 మిలియన్ చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) గ్రేడ్%-%ఏ రిటైల్ షాపింగ్ మాల్స్ విస్తీర్ణం (స్పేస్/వసతి) అందుబాటులోకి వస్తుందని కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ సంస్థ అంచనా వేసింది. ఈ కాలంలో తాజా డిమాండ్‌లో ఇది మూడింట ఒక వంతుగా తెలిపింది. భారత్‌లో తలసరి రిటైల్ స్పేస్ ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయిల్యాండ్, వియత్నాం తదితర దక్షిణాసియా దేశాల కంటే తక్కువగా ఉందని.. రిటైల్ స్పేస్ భారీ వృద్ధి అవకాశాలను ఇది తెలియజేస్తోందని పేర్కొంది. ప్రస్తుతం టాప్-8 పట్టణాల్లో రిటైల్ స్పేస్ 60 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉన్నట్టు తెలిపింది. అంటే 2027 నాటికి మొత్తం రిటైల్ మాల్స్ విస్తీర్ణం 78 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకోన్నట్టు అంచనా వేసింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో కొత్తగా ఒక్క మాల్ కూడా నిర్వహణలోకి రాలేదని తెలిపింది. భారత్ మాదిరే తలసరి ఆదాయం కలిగిన ఇండోనేషియాతో పోల్చి చూస్తే.. 2027 నాటికి తలసరి రిటైల్ స్పేస్ 1.0కు చేరుకునేందుకు గాను భారత్‌లో 55 మిలియన్ ఎస్ఎఫ్‌టీ మేర అదనంగా రిటైల్ మాల్స్ నిర్మించాల్సిన అవసరం ఉంటుందని కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ నివేదిక వివరించింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబై, పుణె, ఢిల్లీ ఎన్‌సీఆర్, అహ్మదాబాద్, కోల్‌కతా నగరాలకు సంబంధించిన వివరాలు ఇందులో ఉన్నాయి.

“భారత రిటైల్ రంగం కీలక దశలో ఉంది. వినియోగదారుల విశ్వాసం, విచక్షణారహిత వినియోగం పెరుగుతుండడం ఈ రంగం సామర్థ్యాలను తెలియజేస్తోంది. ఈ వృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు సరఫరా వైపు సవాళ్లను పరిష్కరించడం ఎంతో అవసరం. నాణ్యమైన రిటైల్ వసతులు లభించేలా చర్యలు తీసుకోవాలి. చురుకైన భారత రిటైల్ మార్కెట్ అవసరాలను తీర్చేందుకు 55 మిలియన్ ఎస్ఎఫ్‌టీ గ్రేడ్%-%ఏ వసతి అదనంగా అవసరం. ఈ దిశగా స్థిరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు పరిశ్రమ భాగస్వాముల సమిష్టి కృషి అవసరం. తద్వారా భారత రిటైల్ రంగం పూర్తి సామర్థ్యాలను అందుకోగలుగుతుంది”అని కుష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ క్యాపిటల్ మార్కెట్స్ ఎండీ సౌరభ్ శట్దాల్ వివరించారు. గురుగ్రామ్ తదితర పట్టణాల్లో నాణ్యమైన రిటైల్ మాల్ వసతులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతున్నట్టు సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా చైర్మన్ ప్రదీప్ అగర్వాల్ సైతం తెలిపారు. మెరుగైన షాపింగ్, వినోదం అన్నింటినీ ఒకే చోట వినియోగదారులు కోరుకుంటున్నట్టు చెప్పారు. ప్రీమియం షాపింగ్ డిమాండ్ ప్రస్తుత సరఫరా మించి ఉన్నట్టు ఎలారా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ వినీత్ దావర్ తెలిపారు. టైర్%-%2, 3 నగరాల్లో మాల్స్ విస్తరణ వేగంగా జరుగుతున్నట్టు చెప్పారు.



# రతన్ టాటా.. జీవితాల్ని మార్చేసే మాటలు

ఢిల్లీ: బిజినెస్ టైకూన్, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. ఈ సందర్భంగా యావత్ భారతం ఘన నివాళులర్పిస్తుండగా.. రతన్ టాటా పలు సందర్భాలలో జీవితాల్ని మార్చేసే స్ఫూర్తిదాయకమైన ప్రసంగాల్ని గుర్తు చేసుకుంటున్నారు.

- ‘జీవితంలో విజయం సాధించాలంటే ఒడిదొడుకులు ఉండటం చాలా ముఖ్యం. ఈసీజీలో సరళ రేఖ ఉన్నదంటే ప్రాణం లేదనే అర్థం’
- కేవలం భౌతిక విషయాలతోనే జీవితం ముడిపడిలేదని ప్రతివాళ్లూ ఎప్పుడో ఒకప్పుడు గ్రహిస్తారు. మనం ప్రేమించే వారిని ఆనందంగా ఉంచడంలోనే మన సంతోషమూ ఉంది.
- తన కోసం పని చేస్తున్న వారి మేలు కోరే వాడే ఉత్తమ నాయకుడు
- వృత్తిని - జీవితాన్ని సమతులం చేయడంపై నాకు నమ్మకంలేదు. వృత్తిని %- జీవితాన్ని మమేకం చేయాలి.
- మీ వృత్తిని, జీవితాన్ని అర్థవంతంగా తీర్చిదిద్దుకోవాలి.
- ఏ ఇబ్బందినీ స్వీకరించకపోవడమే పెద్ద ప్రమాదం. అతి వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో ఏ సవాల్‌నూ స్వీకరించ లేకపోతే అపజయం తప్పదు.
- ఎన్ని కష్టాలనైనా పట్టుదలతో ఎదుర్కోండి. అవే మీ విజయానికి పునాది రాళ్లు
- ఎదుటివాళ్ల దయా గుణాన్ని, ప్రేమను ఏమాత్రం తక్కువగా అంచనా వేయకండి
- మీ జీవితం సాఫీగా ఉండకపోవచ్చు. సమాజంలోని సమస్యలను పరిష్కరించ లేకపోవచ్చు. అలాగని సమాజంలో మీ ప్రాముఖ్యాన్ని తక్కువగా అంచనావేయొద్దు. ధైర్యం, నమ్మకం మనకో దారి చూపిస్తాయి.
- అవకాశాల కోసం ఎదురు చూడకూడదు. అవకాశాల్ని సృష్టించుకోవాలి.
- నాయకత్వమంటే బాధ్యత తీసుకోవడం
- సరైన నిర్ణయాలు తీసుకోవడంపై నాకు దృష్టి లేదు. నిర్ణయం తీసుకొని దానిని విజయవంతం చేయడమే నా పని.
- విజయం అనేది నీవు చేపట్టిన పదవిపై ఆధారపడి ఉండదు. నీవు ఇతరులను ఎంతగా ప్రభావితం చేస్తున్నావన్న దానిపై ఆధారపడి ఉంటుంది.

# హ్యుందాయ్ మెగా ఐపీవో రెడీ

## ధరల శ్రేణి రూ. 1,865%-1,960

## ఈ నెల 15-17 మధ్య ఆఫర్

## రూ. 27,870 కోట్ల సమీకరణ

## అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా రికార్డ్




దక్షిణ కొరియా కార్ల తయారీ దిగ్గజం హ్యుందాయ్ దేశీ అనుబంధ యూనిట్ మెగా పబ్లిక్ ఇష్యూకి రంగం సిద్ధమైంది. 2003లో జపనీస్ అగ్రగామి మారుతీ సుజుకీ ఐపీవో తర్వాత మరో టాప్ ఆటోమొబైల్ సంస్థ లిస్ట్ కానుంది. భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద ఐపీవోగా హ్యుందాయ్ సరికొత్త రికార్డ్ సృష్టించనుంది.

న్యూఢిల్లీ: రెండు దశాబ్దాల తదుపరి మరో ఆటో రంగ దిగ్గజం నిధుల సమీకరణకు వస్తోంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్(హెచ్ఎంఐఎల్) పబ్లిక్ ఇష్యూ ఈ నెల15న ప్రారంభంకానుంది. 17న ముగియనున్న ఇష్యూకి ఒక్కో షేరుకి రూ. 1,865%-%1,960 చొప్పున ధరల శ్రేణిని ప్రకటించింది. ఇష్యూలో భాగంగా ప్రమోటర్ సంస్థ హ్యుందాయ్ మోటార్ కంపెనీ 14,21,94,700 షేర్లను విక్రయానికి ఉంచనుంది. తద్వారా 3.3 బిలియన్ డాలర్లు(రూ. 27,870 కోట్లు) సమీకరించాలని భావిస్తోంది. దీంతో ఇంతక్రితం 2022 మే నెలలో బీమా దిగ్గజం ఎల్ఐసీ రూ. 21,000 కోట్లు సమీకరించిన ఇష్యూని అధిగమించనుంది. వెరసి దేశీయంగా అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా రికార్డు నెలకొల్పనుంది. లిస్టింగ్ తదుపరి కంపెనీ మార్కెట్ విలువ 19 బిలియన్ డాలర్ల (రూ.1.6 లక్షల కోట్లు)కు చేరనుంది.దేశీయంగా కార్ల తయారీ, అమ్మకాలలో మారుతీ సుజుకీ తదుపరి హ్యుందాయ్ మోటార్ ఇండియా రెండో ర్యాంకులో నిలుస్తున్న సంగతి తెలిసిందే. 2025 జనవరి%-%మార్చి కాలంలో క్రెటా ఈవీని ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు హెచ్ఎంఐఎల్ పేర్కొంది. రానున్న కొన్నేళ్లలో మరో 4 ఈవీలను విడుదల చేసే యోచనలో ఉన్నట్లు తెలియజేసింది. 1996లో కార్యకలాపాలు ప్రారంభించిన కంపెనీ వివిధ విభాగాలలో 13 మోడళ్లను విక్రయిస్తోంది. ప్రపంచంలోనే ఇండియా అత్యంత ఆసక్తికరమైన మార్కెట్‌గా కంపెనీ ఎండీ, సీఈవో అన్సూ కిమ్ ఐపీవో రోడ్‌షో సందర్భంగా పేర్కొన్నారు. ఐపీవో ద్వారా కంపెనీ బ్రాండ్ మరింత మందికి చేరువవు తుందన్నారు.

# 15న హ్యుందాయ్ ఐపీవో

## రూ.27,870 కోట్లతో పబ్లిక్ ఇష్యూ

## షేర్ ధరల శ్రేణి రూ.1,865-1,960

న్యూఢిల్లీ/ముంబై, అక్టోబర్ 9: హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భారీ పబ్లిక్ ఇష్యూ ఈ నెల 15న ప్రారంభం కానున్నది. దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా రూ.27,870 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) వస్తున్నది. షేర్ ధరల శ్రేణిని రూ.1,865-1960గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లను ఆకట్టుకొనేందుకు సంస్థ రోడ్‌షో నిర్వహించింది. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో తరుణ్ గార్గ్ మాట్లాడుతూ.. ప్రస్తుత పండుగ సీజన్‌లో కార్ల అమ్మకాలు బాగున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రతికూలతల ప్రభావం ఏమీ లేదన్నారు. కాగా, యాంకర్ ఇన్వెస్టర్ల కోసం షేర్ల బిడ్డింగ్ 14నే మొదలవుతుంది. 17న ముగుస్తుంది. ఇక ఈ ఐపీవోతో ఇప్పటిదాకా భారీది గా పేరున్న ఎల్ఐసీ రూ.21,000 కోట్ల పబ్లిక్ ఇష్యూ రెండో స్థానంలోకి వెళ్లనున్నది. వచ్చే ఏడాది జనవరి-మార్చిలో నాలుగు విద్యుత్తు ఆధారిత వాహనాలను (ఈవీ) మార్కెట్‌కు హ్యుందాయ్ పరిచయం చేయనున్నది. ఆరంభ, గరిష్ఠ స్థాయి ధరల్లో వీటిని తీసుకురానున్నారు. ఇందులో అత్యంత ప్రజాదరణ పొందిన క్రెటా మాడల్ కూడా ఉన్నట్టు సంస్థ ఎండీ ఉన్సూ కిమ్ తెలిపారు.



# తగ్గిన పసిడి, వెండి ధరలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9: బంగారం, వెండి ధరలు వరుసగా రెండోరోజూ తగ్గుముఖం పట్టాయి. బుధవారం న్యూఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల పుత్తడి విలువ రూ.600 దిగి రూ.77,700 వద్ద నిలిచింది. ఇక వెండి రేటు ఏకంగా కిలో రూ.2,800 పడి రూ.91,200 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ లేకపోవడమే ఇందుకు కారణమని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి. కాగా, హైదరాబాద్‌లో 24 క్యారెట్ గోల్డ్ తులం రేటు రూ.760 క్షీణించి రూ.76,690గా ఉన్నది. 22 క్యారెట్ రూ.700 తగ్గి రూ.70,300గా నమోదైంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.